www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com  అక్షరనిజం నగరనిజం  తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 246 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 25 మంగళవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3

Volume : 13 | Issue : 246 | Rangareddy | Editor : Yela.Purushotham | 25 Tuesday,November,2025 | Pages : 4 +4 | Price : 3/-

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## వనస్థలిపురం పరిధిలో వ్యక్తి అదృశ్యం



ఎల్బీనగర్, నవంబర్ 24, (నగర నిజం ) తేదీ 23.11.2025 న సాయంత్రం సుమారు 06:40 గంటల సమయంలో, ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు: మెట్ట. రామారావు తండ్రి: కృష్ణమూర్తి వయస్సు: 49 సంవత్సరాలు వృత్తి: ఫుడ్ డిస్ట్రిబ్యూటర్ చిరునామా: రోడ్ నెంబర్%-%03, వైదేహి నగర్, వనస్థలిపురం అనే వ్యక్తి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. దీనిపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు నమోదు కాగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు క్రింది వనస్థలిపురం పోలీస్ ఫోన్ నంబర్లకు సమాచారం అందించవలసిందిగా పోలీసులు కోరుతున్నారు: 8712662300-8712662277-8712662637

## నగరనిజం జిల్లా అనుబంధం

## ప్రజావాణిలో 12 పిర్యాదులు స్వీకరించిన మెదక్ ఎస్పీ

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోనే పోలీస్ శాఖ ఎస్పీ శ్రీనివాసరావు
- పిర్యాదులపై వెంటనే అధికారులకు ఆదేశాలు



మెదక్ బ్యూరో: నగర నిజం: జిల్లా పోలీస్ కార్యాలయం, మెదక్ జిల్లాజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మొత్తం 12 పిర్యాదులను స్వీకరించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, భూవివాదాలు, పోలీసులకు సంబంధించిన ఇబ్బందులను ఎస్పీకి నేరుగా వివరించారు.ప్రతి పిర్యాదుదారునితో ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి వివరాలు విని, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ఇన్స్‌పెక్టర్లకు తగిన సూచనలు జారీ చేశారు. కొన్ని కేసులపై నేరుగా సంబంధిత ఎస్ఎచ్ఓలతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ అన్నారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ఇప్పటివరకు అనేక కేసులు పరిష్కారమవడంతో ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

## చేగుర్ గ్రామంలో చాయ్ బిస్కట్‌నీ ప్రారంభించిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్,






షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి మొగిలిగిద్ద రాజు గౌడ్ ఆధ్వర్యంలో చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బిస్కెట్ నీ ప్రారంబించిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య , మంకల శ్రీశైలం , ఆవుల శివ , గ్రామ కమిటీ అధ్యక్షుడు గుఱుగుర్తి రాజశేఖర్ , వెంకట చారి , గుండాల వేణుగోపాల్ , గుండాల సమూలయ్య , గుండాల వేణుగోపాల్, డీలర్ యం శ్రీనివాస్, చేగూర్ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్,బాగోళ్ళ యాదయ్య ,మాజీ వార్డు సభ్యులు పబ్బే రవితేజ , భాస్కర్ గౌడ్, యం గిరి గౌడ్ , యువకులు మహమ్మద్ ఖలీద్, బియ్యనీ సతీష్ , మొగిలిగిద్ద జగన్ , కుమ్మరి దేవప్ప, మొగిలిగిద్ద గణేష్ గౌడ్, మంచన పల్లి శివ , కొత్తూరు రాజు , ఎన్ జంగయ్య, బల్ల రమేష్, బియ్యని శ్రీకాంత్ , మొగిలిగిద్ద వెంకటేష్ గౌడ్, ఎం రాఘవేందర్ గౌడ్, మొగిలిగిద్ద సాయి , కుమ్మరి రాజు, మహేష్ గౌడ్, గుండాల రవి , తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఫ్రూట్ మర్చంట్ చిరకాల కళ..... మంత్రి తుమ్మల సారధ్యంలో నెరవేరబోతుంది

- ఆత్మీయ సమ్మేళనంలో యుగంధర్



ఖమ్మం: (నగర నిజం బ్యూరో), నవంబర్ 24,ఖమ్మం హెూల్ సేల్ ఫ్రూట్ మార్చంట్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్యఅతిథిగా డా? శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొని మాట్లాడారు . మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సంకల్పంతోనే ఫ్రూట్ మర్చంట్స్ కు స్థలం ఖానాపురం ఇండస్ట్రీ ఏరియా లో మూడున్నర ఎకరాలు లభించిందని సంక్రాంతి కంటే ముందు శంకుస్థాపన చేస్తామని అన్నారు . ఫ్రూట్ మర్చంట్ వ్యాపారస్తులు కష్టపడే ప్రతి రూపాయిని కూడా మీ కుటుంబం కోసం ఖర్చు పెట్టుకోవాలని సూచించారు . ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు అందరూ కలిసికట్టుగా ఉండి వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెంది కష్టమర్లకు (ప్రజలకు) సరసమైన ధరలకు నాణ్యమైన పండ్లు లను అందించి వారి మనులను పొంది మన ఖమ్మం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని కోరారు . ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పండ్లు తోట మీద ఆధారపడే 30 వేల నుండి 50 వేల రైతులు కు లబ్ది చేకూరుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు , వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ దీపక్ చౌదర్ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార , 38వ డివిజన్ కార్పొరేటర్ షౌకత్ ఆలీ , ఖమ్మం హెూల్ సేల్ ఫ్రూట్ మార్చంట్ వెల్ఫేర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె జానీ మియా , జనరల్ సెక్రటరీ ఏ. శ్రీనివాస రావు , గౌరవ అధ్యక్షులు జి శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్దుల్ నబి , జనరల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర్లు , ట్రెజరర్ ఎండీ. ఉస్మానియా అలీ , అడ్వైజర్ ఏ. మల్లికార్జున్ రావు , మెంబెర్స్ ఎస్.కె ఖాసీం , ఎస్.కె కరీం లు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్

- (టి.జి.పి.ఏ.) నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా
- వరకాల విజయకుమారి. ఎన్నిక.



ఖమ్మం: (నగర నిజం బ్యూరో), నవంబర్ 24, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిన్న హైదరాబాద్ నందు టి.జి.పి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారికి అందించాల్సిన వసతులు,సౌకర్యాల కొరకు టి.జి.పి.ఏ.కృషి చేస్తుందన్నారు. గురుకులాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల పక్షాన టి. జి.పి.ఏ.శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. కార్యవర్గ సమావేశ అనంతరం అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ నీ నియమించడం జరిగింది.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరకాల విజయకుమారి ని నియమిస్తూ నియామాక ఉత్తర్వులు అందించారు. నూతనంగా టి.జి.పి.ఏ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వరకాల విజయకుమారి మాట్లాడుతూ.నా మీద నమ్మకంతో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళనైన నాకు జనరల్ కమిటీలో అవకాశం కల్పించినందుకు ఫౌండర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా టి.జి.పి.ఏ.ను బలోపేతం చేస్తూ గురుకుల పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్,ఉపాధ్యక్షులు కోట లోకేష్ మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు,జిల్లా కమిటీల నాయకులు,మండల, అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు.





ఖమ్మం: (నగర నిజం బ్యూరో) నవంబర్ 24,పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాతంగి తులసయ్య,లక్క సాంబశివరాణి, కాంగ్రెస్ నాయకులు బోయిన గురవయ్య,లక్క రాముడు,బోయన నరసింహారావు,బోయిన ప్రసాద్ పతానపు నాగయ్య,దేగల రోశయ్య,తీగ వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ డోక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణిలో 76 దరఖాస్తులు స్వీకరణ

- ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులే కీలకం - కలెక్టర్ ప్రావీణ్య
- ప్రాధాన్య సమస్యలపై వేగవంతమైన చర్యలు ఆదేశం



మెదక్ బ్యూరో: నగర నిజం: సంగారెడ్డి జిల్లాజిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని విభిన్న ప్రాంతాల నుంచి వచ్చిన 76 మంది దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తుపై తక్షణ చర్యలు తీసుకొని, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాధాన్య సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి లక్ష్యపూర్వకంగా పని చేయాలని సూచించారు.కార్యంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైదేహి నగర్ కాలనీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలి : కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 24, (నగర నిజం) ఎల్‌బీ నగర్ నియోజవర్గం వైదేహి నగర్ కాలనీ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ గారికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి వినతి పత్రం సమర్పించారు. జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...కాలనీలో పార్కుల అభివృద్ధి, ప్రహరీ గోడలకు రంగులు, సంక్షేమ సంఘం భవన మరమ్మతులు, అలాగే పలు రోడ్ల మరమ్మతులు మరియు అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు. అభ్యర్థనను పరిశీలించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పందిస్తూ త్వరలోనే కాలనీని ప్రత్యక్షంగా సందర్శించి, సమస్యలను ఒకటి తర్వాత ఒకటి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో

- విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ చేసిన సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్,





షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ ప్రాథమిక ప్రధానో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ కురుమ, సహకారంతో విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ళ విటల్, మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ కురుమ, మాజీ వార్డు సభ్యులు కుమ్మరి దేవప్ప, గుండాల కవిత శ్రీనివాస్ కుర్మా, వడ్డె శ్రీనివాస్, మరియు గ్రామస్తులు కుమ్మరి రాజు, మొగిలిగిద్ద వెంకటేష్ గౌడ్, గుండాల రవి, మొగిలిగిద్ద ఉపేందర్ గౌడ్, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలనుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కు చేసింది ఏమిలేదు

- బీజేపీ నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి



చౌటుప్పల్ నవంబర్ 24 (నగర నిజం) :స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ లింగారెడ్డి గూడెం శుభం గార్డెన్లో కైరంకొండ అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా డా గంగిడి మనోహర్ రెడ్డి వచ్చి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో బీజేపీ సర్పంచ్ వార్డు మెంబెర్స్ 26 గ్రామ పంచాయతీ లో పోటీ చేసి ఎక్కువ గ్రామ పంచాయతీ లను బీజేపీ కైవసం చేసుకుంటున్నది. రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు ఆరు గ్యారంటీలు 420 అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ ఎలక్షన్ లో కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి విజయం దిశగా వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకుల జంగయ్య గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్, రమణగోని శంకర్, యాస అశోక్ రెడ్డి, కాయితీ రమేష్ గౌడ్ , దుర్గా కృష్ణ, పుట్టపర్తిని బాలరత్నం,పన్ను శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల శ్రీనివాస్ చారి, సిహెచ్ ఎల్లేష్,తిండు భాస్కర్, కొయ్యడ స్వామి ,మహేందర్ రెడ్డి,తడక శ్రీనివాస్, అంజయ్య, నరసింహ,మల్లేశం,సంజీవ, రఘురాం, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రజాప్రతినిధుల అండతో కుంటకట్ట ధ్వంసం!

- అక్రమ తవ్వకాలపై రెవెన్యూ-ఇరిగేషన్ శాఖల దూకుడు
- కేసు నమోదు ప్రక్రియ మొదలు తూప్రాన్‌లో కలకలం





మెదక్ బ్యూరో: నగర నిజం:తూప్రాన్, నవంబర్ 24-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ హద్దుల్లోని అవుస ప్రాంతంలో ఉన్న కుంటకట్టను గత నాలుగు రోజులుగా రాత్రివేళల్లో ఆక్రమార్కులు అక్రమంగా తవ్వడం బయటపడింది. జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న 30 అడుగుల రోడ్డుకు సులభ మార్గం కల్పించేందుకు ఒక ప్రముఖ మాజీ మున్సిపల్ ప్రజాప్రతినిధి అండదండలతో ఈ చర్యలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల ఆగ్రహం, మీడియా వరుస కథనాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం రెవెన్యూ ఎమ్మార్వోతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు కుంటకట్టను ప్రత్యక్షంగా పరిశీలించారు. కట్టను తొలగించి అక్రమంగా తవ్విన?లను పూర్తిగా పరిశీలించిన అధికారులు, ఇది స్పష్టంగా చట్టవిరుద్ధమని తెలిపారు.ఒక జెసిబి ఆధారంగా మాజీ మున్సిపల్ ప్రజాప్రతినిధి పేరుతో అనుబంధం ఉన్నట్లు వెలుగులోకి రావడంతో, వెంటనే చట్టపరమైన ప్రక్రియలు ప్రారంభమయ్యాయి. ఇరిగేషన్ అధికారులు తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్సై శివానందం లకు ఫిర్యాదు సమర్పించి కేసు నమోదు చేయాలని కోరారు.కుంటకట్ట ధ్వంసం వల్ల అవుస ప్రాంతంలో నీటి నిల్వలు నాశనమయ్యాయని, పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులైనా ఈ ఘటనను అడ్డుకోలేకపోవడం ప్రజల్లో ఆవేదనను కలిగిస్తోంది.ఇంత పెద్ద అక్రమానికి వెనుక ఉన్నవారు ప్రజాప్రతినిధులేనని బట్టబయలవడంతో, రాబోయే రోజుల్లో కొంతమంది మాజీ నాయకులు “మేమే నాయకులం%ొ% మేమే చైర్మన్‌లు” అంటూ పెత్తనం చూపుతున్న తీరు మరింత వివాదానికి దారితీస్తోంది.

# మహిళలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే రేవంత్ సర్కార్ లక్ష్యం-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- శంషాబాద్ మండల కార్యాలయంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,నవంబర్ 24(నగరనిజం ప్రతినిధి): తెలంగాణలో మహిళలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. గడిచిన రెండేళ్లలో మహిళల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పుకొచ్చారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ మేరకు స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలను తయారు చేయించిందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలుదొక్కుకుంటూ అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం ప్రభుత్వం మహిళలకు తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్నీ, కాంగ్రెస్ సీనియర్ నేత కోడిగంటి చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్,మల్కారం మాజీ సర్పంచ్ కొత్త మాధవి యాదగిరి రెడ్డి తదితర అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క







ఇబ్రహీంపట్నం, నవంబర్ 24 (నగరనిజం) : మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజక వర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీలేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.బి.పల్లిలో అంబటి ఆగయ్య దశదినకర్మ నివాళు లర్పించిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన అంబటి ఆగయ్య దశదిన కార్యక్రమాన్ని సోమవారం వారి కుటుంబ సభ్యులు ఎస్ బి పల్లి లోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె మహేందర్, గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, నాయకులు నరసింహ, గుండు సురేష్, కుమ్మరిగూడెం పాండు, బుడుగు ఆంజనేయులు, జామకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తపస్ నవాబ్ పేట్ మండల అధ్యక్షులుగా సి. రాజేందర్ , ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌళి సమక్షంలో స్థానిక తపస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులుగా సి. రాజేందర్ (ఎం.పి.పి.ఎస్. మాదిరెడ్డి పల్లి) ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి మాట్లాడుతూ తపస్ విద్యారంగా సమస్యలు సాధించడంతోపాటు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలియజేస్తూ నూతనంగా ఎన్నిక అయిన మండల బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి సంఘాన్ని మరింత విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు అనంత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోమ కమల్ రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ ప్రసాద్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేగుర్ గ్రామంలో సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం గొప్ప కార్యాన్ని చేపట్టారు. వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న చేగురు పెట్రోల్ పంపు నుండి కోమటి కుంట వరకు గల మట్టి రోడ్డుకు ఆయన స్వంత నిధులను ఉపయోగించి తక్షణ మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, “రాత్రి పగలు ప్రయాణించే రైతులు, స్థానికులు దెబ్బతిన్న రోడ్డు వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. బాటచరుల కష్టాలను గుర్తించి, ప్రజల శ్రేయస్సు కొరకై వెంటనే స్పందించడం నా బాధ్యతగా భావించాను,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ధరూర్ సతీష్ పటేల్ తో పాటు ఆవుల శివ, గునుగుర్తి రాజశేఖర్, కావలి భీమయ్య, మీసాల శ్రీను, మాన్క సురేష్, మాన్క సాయి, బొల్గం మల్లేష్, బొల్గం బాలరాజ్, పబ్బే నర్సింహ, కావలి రంజిత్, మాదారం హరి, ఎర్రోళ్ల నవీన్, మల్లాపురం రమేష్, బల్ల ప్రేమ్, అన్నారం రాజు, కందాడ అరవింద్, గడ్డమీది నర్సింహ, ఎర్రోళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపీ డీకే అరుణ

- దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్



మహబూబ్‌నగర్ నవంబర్ 24 (నగరనిజం న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు. నారాయణపేటలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు వ నిర్వహిస్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3 వేల కోట్లు పంచాయతీల నిధులు ఆగిపోయాయని వెల్లడించారు. ఆ నిధుల కోసమే కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తోందిని అన్నారు.గందరగోళంగా.. రిజర్వేషన్లుఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్లు నిర్వహించడం విచారకరమని పేర్కొన్నారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు . పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు. అలాంటప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్స్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు.ఏ రకంగానైనా సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలంటూ తాయిలాలు ప్రకటిస్తుందని విరుచుకు పడ్డారు. దసరాకు ఇవ్వాల్సిన చీరలు ఇప్పుడెందుకు ఇస్తున్నన్నారని ప్రశ్నించారు. పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ కావాలా..? కాంగ్రెసోళ్ళు ఇచ్చే ముతక చీరలు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కొడంగల్‌కు రోడ్లు వేసుకుంటే హైదరాబాద్ , సికింద్రాబాద్‌లా మారిపోయినట్లేనా ? నని నిలదీశారు. జిల్లా వాసికి ముఖ్యమంత్రి అవకాశం వచ్చినా ఇక్కడి ప్రజలకు ఒరిగింది ఏమిలేదని ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రం అభివృద్ధి నుంచి దూరమవుతోంది...?

# ప్రజల్లో తీవ్ర ఆవేదన

- రాజశేఖర్ అవుటి న్యాయవాది, రాష్ట్ర న్యాయ సలహాదారుడు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం:వికారాబాద్ జిల్లా కేంద్రానికి రావాల్సిన ముఖ్యమైన విద్యా సంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలు వరుసగా (కొడంగల్) కోస్గి వైపు మళ్లిపోవడం ప్రజల్లో తీవ్ర ఆవేదనతో పాటు ఆగ్రహాన్నీ రేకెత్తిస్తోందని న్యాయవాది రాష్ట్ర న్యాయ సలహాదారుడు రాజశేఖర్ అవుటి ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో నడుస్తుందని రాజశేఖర్ అన్నాడు. జిల్లా అభివృద్ధి చెందకపోవడంపై ఆయన కొన్ని విషయాలు మాట్లాడారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు కావాల్సిన నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను (కొడంగల్ ) కోస్గికి తరలించడం వికారాబాద్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.వెనుకబడ్డ జిల్లాగా గుర్తింపు పొందిన వికారాబాద్ కేంద్ర అభివృద్ధి మరింత దూరమవుతున్నట్లు కనిపిస్తోంది ప్రజలు ఆవేదన చెందుతున్నారు అన్నారు. నర్సింగ్ కాలేజీ, స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్, జెఎన్‌టియు కళాశాల , పట్టణ రింగ్‌రోడ్ , ఇతర కీలక అభివృద్ధి సంస్థలుజిల్లా కేంద్రాన్ని వదిలి (కొడంగల్) కోస్గి దగ్గరలోనే ఏర్పాటు అవ్వడం ప్రజలలో తీవ్ర నిరాశను కలిగిస్తుందన్నారు.అలాగే చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్న రోడ్డు రవాణా సదుపాయాలు, కొత్త రహదారులు కూడా వికారాబాద్‌ను పక్కనబెట్టి (కొడంగల్) కోస్గి వైపునకే మళ్లించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా భవిష్యత్తు మరింత చీకటి దిశలోకి వెళ్తుందనే భయం ప్రజల్లో పెరుగుతుందన్నారు.వికారాబాద్ ప్రజలు ఎంతో కష్టపడి సాధించిన జిల్లా ఇప్పుడు అభివృద్ధి అవకాశాలను వరుసగా కోల్పోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందన్నారు.ఈ పరిస్థితుల్లో, వికారాబాద్ పట్టణ ప్రజలు జిల్లా అభివృద్ధి కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారని ఆయన తెలియజేశారు.త్వరలోనే ఒక అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి, తెలంగాణ ఉద్యమ శైలిలో బందులు, ఆందోళనలు, ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు.ఇది ఇలా ఉండగా, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు తెలంగాణ శాసనసభా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతిని వ్యక్తం చేస్తున్నానన్నారు.జిల్లా కేంద్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకుని, అభివృద్ధి సంస్థలను వికారాబాద్ కేంద్రానికి తీసుకురావడానికి ఆయన శాసనసభ్యులతో కలిసి ముందడుగు వేయాలని కోరుకుంటున్నాను అన్నారు.జిల్లాలో జరగబోయే ఉద్యమాలను నివారించాలంటే, ప్రజల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని సూచిస్తున్నానని తెలియజేశారు.

# డ్రగ్స్ ,అవినీతిని మీ జీవితములో దగ్గరికి రానియకండి

- విద్యార్థులకు ఐహెచ్ఆర్ డిజి సిఇఒ చైర్మన్ డా.సిహెచ్ విజయమోహనరావు పిలుపు






భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (నగరనిజం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్ల లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆద్వర్యం లో డ్రగ్స్ ,అవినీతి కి వ్యతిరేకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాడే హ్యూమన్ రైట్స్ పై విద్యార్థులకు అవగహాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డిజి సిఇఒ చైర్మన్ , డా.సిహెచ్ విజయమోహనరావు విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సమాజం ఎదుర్కొంటున్న డ్రగ్స్ మరియు లంచములు తీవ్ర పరినామం సమాజము మరియు విద్యార్డులమీద పడుతుంది అని అన్నారు. విద్యార్థి దశలోనే చక్కని ప్రవర్తన కలిగి క్రమశిక్షణతో మేలగాలని తల్లిదండ్రులను పెద్దలను గౌరవించే విధం గా ఉండాలని అన్నారు పల్లె ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చి డ్రగ్స్ భారిన పడుతూ తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని ఈ సందర్భంగా విద్యార్థులకు హితబోధ చేశారు. డ్రగ్స్ ,అవినీతిని మీ జీవితములో దగ్గరికి రానియకండి అని చెప్తూ ఫండమెంటల్ రైట్స్ గురించి వివరించారు.భారత రాజ్యాంగం భాగం–ప్రకారం మొత్తం ఆరు ప్రాథమిక హక్కులు హామీ ఇవ్వబడ్డాయి. ఇవి వ్యక్తిగత గౌరవం, వ్యక్తిత్వ వికాసం, స్వేచ్ఛలు మరియు హక్కులను రాష్ట్రం నుంచి రక్షిస్తాయి. ప్రాథమిక హక్కుల అమలుకు రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం కల్పించబడింది. భారత రాజ్యాంగంలోని ఆరు ప్రాథమిక హక్కులు1. సమాన హక్కు (ఆర్టికల్ 14–18)చట్టం ముందు సమానత్వం, మరియు మతం, వర్ణం, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది.2. స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్ 19–22)మాట్లాడే స్వేచ్ఛ, వ్యక్తీకరణ, సమావేశం, సంచారం, నివాసం, వృత్తి స్వేచ్ఛలు ఇందులో ఉంటాయి.3. దోపిడీ వ్యతిరేక హక్కు (ఆర్టికల్ 23–24)బలవంతపు శ్రమ, మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికత్వాన్ని నిషేధిస్తుంది.4. మత స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్ 25–28)ఏ మతాన్నైనా ఆచరించడం, ప్రచారం చేయడం, ప్రచురించడం వంటి స్వేచ్ఛను హామీ ఇస్తుంది.5. సాంస్కృతిక మరియు విద్యా హక్కులు (ఆర్టికల్ 2–30)పౌరుల భాష, సంస్కృతి, సంప్రదాయాలను రక్షిస్తుంది.అల్పసంఖ్యాకులకు తమ స్వంత విద్యాసంస్థలు స్థాపించి నిర్వహించే హక్కు ఉంటుంది.6. రాజ్యాంగ పరిహార హక్కు (ఆర్టికల్ 32)ప్రాథమిక హక్కులు ఉల్లంఘించినపుడు సుప్రీం కోర్టు లేదా హైకోర్టును నేరుగా ఆశ్రయించే హక్కు.ప్రధాన లక్షణాలున్యాయబద్ధంగా అమలులోకి వచ్చే హక్కులుఈ హక్కులను కోర్టుల ద్వారా అమలు చేయించవచ్చు.తగిన పరిమితులకు లోబడి ఉండే హక్కులుఉదాహరణకు: మాట్లాడే స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ వంటి హక్కులకు ప్రజా శాంతి, భద్రత, నైతికత కోసం పరిమితులు ఉంటాయి.హక్కుల వికాసం2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యా హక్కు (ఆర్టికల్ 21–) చేర్చబడింది.6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు కల్పించబడింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, డా. దిలీప్ కుమార్ జవ్వాజీ జాతీయ ఎస్టి హక్కుల చీఫ్,జిల్లా కోఆర్డినేటర్లు పెదపూడి కనక రాజు,జి. చిరంజీవ,మండల టీమ్ లీడర్లు,ముఖ్య సలహాదారు ఉపాధ్యక్షుడు డా.ఈ యేసు జీవం,అధ్యక్షుడు కొట్ర బాబు రావు,కార్యదర్శిమిస్టర్ తన్నీరు కృష్ణ,జాయింట్ సెక్రటేరియట్మిస్టర్ తెల్లం శ్రీనివాస రావు కోశాధికారిమేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం తిరిగి హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడుతూ తల్లి, తండ్రి మరియు ఉపాధ్యాయులు చెప్పు చదువును బాగా చదివి తల్లి, తండ్రులకు మంచి పేరు చర్ల అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్, ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు గుండాల సాములయ్య, సభ్యులు గుండాల కవిత శ్రీనివాస్, కుమ్మరి దేవప్ప, వడ్డే శ్రీనివాస్, నరసింహ మరియు మొగిలిగిద్ద గణేష్ గౌడ్, సోలిపేట శేఖర్ గౌడ్, గుండాల రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు కాప్రా తాసిల్దార్ బై రెడ్డి రాజేస్









నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 24:ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని మండల రెవెన్యూ అధికారి బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములపై వచ్చిన కథనాలపై సోమవారం పత్రిక ప్రకటన విడుదలచేశారు.కార్పొరేషన్ పరిధిలో సర్వే నెంబర్ 803లోని ఐదు ఎకరాల భూమి స్పెషల్ ట్రైబ్యునల్ కోర్టు ఆదేశాల ప్రకారం కొనుగోలుదారుని ఆధీనంలో ఉన్నదని తెలిపారు. సర్వే నెంబర్ 804లోని ఐదు ఎకరాలలో రెండు ఎకరాలను కొందరు ఆక్రమించి అక్రమ వ్యవసాయం చేస్తున్నట్లు గుర్తించామని చట్టపైన చర్యలు తీసుకుని భూమిని స్వాధీనపరచుకుంటామన్నారు.సర్వే నెంబర్ 648లోని ప్రభుత్వ భూమిలో మూడు ఎకరాల విస్తీర్ణంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నర్సరీ ఏర్పాటు కోసం కేటాయించబడినదని తెలియజేశారు. ఇందులో ఎలాంటి ఆక్రమణలు లేవని వెంటనే స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.సర్వే నెంబర్ 810 భూమిలో కంచె తొలగించి రెండు ఎకరాల స్థలంలో ప్లాట్లు చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. సర్వే నెంబర్ 825లో ఐదు ఎకరాల భూమి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది జయసింహ పాల్గొన్నారు.

# జిఓ 46ను ఉపసంహరించకపోతే రాష్ట్రాన్ని దిగ్బంధనం చేస్తాం

- బీసీ కుల సంఘాల భవిష్యత్తు కార్య చరణ సదస్సులో హెచ్చరిక బిగ్గరించిన బీసీలు.
- మోసం చేసే ప్రయత్నాలు మానుకోకపోతే భరతం పడతా బిఆర్ కృష్ణయ్య
- నమ్మించి నట్టేట్ట ముంచిన ప్రభుత్వంపై ధ్వజమెత్తినబి డాక్టర్ వకుళాభరణ కృష్ణమోహన్ రావు
- ప్రకటించింది ప్రభుత్వమే బిలన్యాయం చేస్తుంది ప్రభుత్వమేబిసినిమా దర్శకుడు ఎన్.శంకర్



హైదరాబాద్ నవంబర్ 24 (నగరనిజం ) బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్లకు మొండి చెయ్యి చూపిస్తూ, విడుదల చేసిన జీవో ఎం నంబర్ 46ను వెంటనే రేపటి క్యాబినెట్ సమావేశంలో ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాలని 100 బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ప్రభుత్వం అన్యాయం చేయాలని కుట్రలు చేస్తే పతనం తప్పదని హెచ్చరించాయి.సోమవారం నాడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో 100 బీసీ సంఘాల ఉద్యమ కార్యాచరణ సమావేశం, రాష్ట్ర బీసీ కమిషన్, మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అధ్యక్షతన జరిగింది.ప్రభుత్వ వైఖరిని ఖండించారు వాడి వేడిగా సమావేశం జరిగింది.సమావేశంలో ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ.....ప్రభుత్వం బీసీలను ఇంతగా అందగా చేయడం దుర్మార్గం అని అన్నారు. ఇన్నాళ్లుగా నమ్మబలికి ఇప్పుడు కోర్టులను అడ్డుపెట్టి 42% రిజర్వేషన్ల ఎగవేతకు కుట్రలు చేయడం, ధారుణమని అన్నారు. ప్రభుత్వం తన నైజాన్ని మార్చుకొని హామీకి కట్టుబడి, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. బీసీలు అమాయకులు కాదని రిజర్వేషన్ల సాధనకు రాష్ట్రవ్యాప్త మెరుపు ఉద్యమాలతో ముందుకెళ్తామని అన్నారు. హైకోర్టులో సరైన వాదనలు, సాక్షాలతో సి రిజర్వేషన్ల పెంపును సాధించడానికి ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అనైతిక, ఆదర్శం, మోసం, అన్యాయ%శీ%లతో ప్రభుత్వం ఏం సాధించలేదని, ప్రజలు తిరగబడేలా, వ్యవహారం ముదరక ముందే మెజార్టీ బీసీల డిమాండ్ ను పరిష్కరించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్ల పెంపు కేసు బలంగా ఉందని, సరైన రీతిలో వాదనలో ఉంటే సాధించవచ్చు అన్నారు. ఈ పవిత్ర బాధ్యత ప్రభుత్వంపై ఉంటే, దానిని విస్మరించి రిజర్వేషన్ల పెంపును ఎత్తివేయడానికి కుట్ర చేయడం తగదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకపోవడం, ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయంగా కొనసాగాలని. కృష్ణయ్య హితువు పలికారు. తొలుత డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు ప్రసంగిస్తూ.....ప్రభుత్వం మొదటి నుండి ఈ అంశంలో వ్యవహరించిన ప్రతి దశలో చేసిన తప్పులను సాధికారికంగా ఎత్తిచూపారు. ఏ ఒక్కటి కూడా ప్రామాణిక పద్ధతులు పాటించలేదన్నారు.1) సిపెక్ కుల సర్వే స్వతంత్ర కమిషన్ చే నిర్వహించాలి అలా కాక ప్లానింగ్ డిపార్ట్మెంట్ చేసింది. న్యాయపరంగా చెల్లుబాటు కాదు 2) స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల ఖరారు డెడికేషన్ కమిషన్ నివేదికలు గోప్యంగా ఉంచారుబిఇది న్యాయపరంగా తప్పు4) జీవో నెంబర్ 9 జీవో నెంబర్, 46 రెండు తప్పే, ఇప్పటికీ సోదాహరణ లతో ఇలా అనేక అంశాలను వివరిస్తూ సమావేశంలో మాట్లాడారు. బిసి యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు పాలూరు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ....ప్రభుత్వం అన్ని దశలలో తప్పులు చేస్తూ వచ్చిందన్నారు కోర్టులను, చట్ట సభలను, బీసీలకు మోసం చేసిందని విమర్శించారు. సినిమా దర్శకుడు ఈ ఎన్ శంకర్ ప్రసంగిస్తూ...42% రిజర్వేషన్లను వారే ప్రకటించారు. అమలుకు కట్టుబడి ఉన్నాం ఇప్పుడేమో ఇవ్వలేం అంటున్నారు. ఈ వైఖరి బీసీలను నట్టేట ముంచడమే అన్నారు. దీని మూకుమ్మడిగా ఐక్యమై సాధించాలన్నారు. ఈ సమావేశంలో 100 బీసీ కుల సంఘాల నేతలు, 30 30 బీసీ సంఘాలు, మహిళ, విద్యార్థి, నిరుద్యోగ, యువజన న్యాయవాదులు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు ప్రముఖులలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ,జాతీయ బీసీ సంక్షేమ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్, జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జసత్యం ,జాతీయ యాదవ హక్కుల సంఘం రాములు యాదవ్ ,డాక్టర్ శంకర్ ముదిరాజ్ సంఘం కొండ దేవయ్య మున్నూరు కాపు సంఘం ,జయంత్ రావు కుమ్మరి సంఘం ,కోల శ్రీనివాస్ పూసల సంఘం , బోయ సంఘాల జాతీయ నేత బోయ గోపి,రాజ్ కుమార్ పద్మశాలి సంఘం, వీరేందర్ గౌడ సంఘం కే శ్రీనివాస్ కురుమ సంఘం , గొరిగ మల్లేష్ యాదవ్ తెలంగాణ ఓబీసీ ఫ్రంట్ చైర్మన్ , సిహెచ్ మల్లేష్ వంశరాజ్ సంఘం ,అశోక్ ఆరెకటిక సంఘం గాధ సమ్మయ్య రాజన్నల సంఘం వి.వెంకటేశ్వర్లు బుక్కయ్య వార్ల సంఘం టి . లక్ష్మణ్ మూర్తి దాసరి సంఘం వివిధ జాతీయ బీసీ సంఘాల నాయకులు అంజి, రాజేందర్, నీలం వెంకటేష్ , గొరిగే మల్లేష్ యాదవ్, వంశీకృష్ణ, అనంతయ్య , బరక కృష్ణ, నరేందర్ నేత , రఘు పెరిక,మహిళా నేతలు అన్నపూర్ణ గౌడ్, పద్మ, అంజలి యాదవ్, దివ్య గౌడ్, మున్నగు వారు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసంగించారు. ఉద్యమంలో పూర్తిస్థాయిలో పాల్గొంటామని హామీ ఇచ్చారు. తీర్మానాలు రేపటి క్యాబినెట్ మీటింగులో , జీవో నెంబర్ 46ను బెషరత్తుగా ఉపసంహరించుకోవాలి.చఈనెల 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలి చఈనెల 29 నుండి రహదారుల దిగ్బంధనం చడెడికేటెడ్ కమిషన్ నివేదికలను వెంటనే బహిర్గతం చేయాలి.చజస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిటీ నివేదికను బయట పెట్టాలి. చఎక్కడికక్కడ వెంటనే అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల ఇళ్లను శాంతియుతంగా ముట్టడి చేయాలి. మౌన దీక్షలు గా పాటించాలి. చజనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశం ఇచ్చి గెలిపించాలని తీర్మానించారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం.

- చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలిగే పల్లి శ్రీనివాస్ యాదవ్.



మొయినాబాద్,24 నవంబర్ ( నగర నిజం):గన్నోజి భాస్కరాచారి..గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు అందరూ కలిసి పని చేసుకుందామని చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్ అన్నారు సోమవారము మండల పరిధిలోని బాకారం గ్రామంలో ప్రభుత్వ నిధులు 3 లక్షలతో నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతో సాగుతున్నాయని తెలిపారు అందులో భాగంగా అభివృద్ధిలో నిర్మాణ పనులకు మూడు లక్షలు నిధులు రావడం అభినందనీయం అన్నారు గ్రామాలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించుకొని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు గ్రామాల్లో అభివృద్ధి చెందినప్పుడే గ్రామ తో పాటు దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు ముఖ్యంగా యువత దేశ అభివృద్ధికి నిమ్మకలాంటి వారిని అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బందీ అనిల్ ముదిరాజ్ నాయకులు దండుపల్లి రాములు జంగయ్య మహేందర్ భుజంగం మంగల్ శంకరయ్య సిరిగిరి నరసింహ సిరిగిరి శ్రీనివాస్ అనిల్ ముదిరాజ్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆలయాల అభివృద్ధికి వేగంగా అడుగులు

- ఒక్కోదగ్గర ఒక్కో విధంగా ఆలయాలను అభివృద్ధి
- బాసర టూ కీసర దాకా, భద్రాచలం టూ భద్రకాళి అన్ని డెవలప్ చేస్తున్నం దేవాదాయ శాఖ
- ప్రజా ప్రభుత్వంలో దేవాలయాల ఆదాయం ఘనంగా పెరిగింది
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యతః కొండా సురేఖ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం :ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల ఆదాయం గతం కంటే ఘననీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో పదేండ్లు ముఖ్యమంత్రి చేసిన ఒక నాయకుడు కేవలం ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేయగా ప్రజా ప్రభుత్వంలో మాత్రం అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు సర్కారు కృషి చేస్తున్నది. అందుకే, ఆదాయం పెద్ద ఎత్తున పెరిగింది. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు ఆదాయం వస్తే... ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతున్నాయి.కార్తీక మాసంలో... యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి ప్రజా ప్రభుత్వంలో భారీ ఆదాయం వచ్చింది. ఈ సమయంలోనే స్వామివారిని దర్శించుకున్న మొత్తంగా 20 లక్షల 52 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రజా ప్రభుత్వం భక్తులకు వసతులు కల్పించడం పెరగడంతో... భక్తుల సంఖ్య పెరిగిందని ఎండోమెంటు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. టెంపుల్ కు ఆదాయం 17 కోట్ల 62 లక్షల 33 వేల 331 రూపాయలు వచ్చాయి. అయితే, గతేడాది ఆదాయ 14 కోట్ల 30 లక్షల 69 వేల 481 రూపాయలు వచ్చిన పరిస్థితి ఉంది. మొత్తంగా పరిశీలిస్తే... గతేడాది కంటే 3 కోట్ల 31 లక్షల 63 వేల 850 ఆదాయం స్వామివారి దేవాలయానికి అధికంగా వచ్చింది. అయితే, ఈ ఆదాయం కూడా టెంపుల్ అభివృద్ధికే ఉపయోగించనున్నామని దేవాదాయ శాఖ స్పష్టం చేస్తున్నది. ప్రధాన దేవాలయాల అభివృద్ధిలో పరుగులు వీటితో పాటు రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధిపై ఎండోమెంటు శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలోని దేవాదాయ శాఖ పెట్టింది. అందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపొందించి వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా... రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాల్లో సుమారు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెడీఅయింది. ముఖ్యంగా చెరువుగట్టు, కొండగట్టు, భద్రాచలం, వేములవాడ ఆలయాలకు భారీగా నిధులు కేటాయించింది. యాదగిరి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి 60 కిలోల బంగారు తాపడం పనులు జరుగుతున్నాయి. ఇందులో దేవస్థానం వద్ద నిల్వ ఉన్న 25 కిలోల బంగారంతోపాటు విరాళంగా వచ్చిన 35 కిలోల బంగారాన్ని వినియోగిస్తున్నారు. గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ చార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. రానున్న బ్రహ్మోత్సవాల నాటికి ఈ పనులు పూర్తికానున్నాయి. ఇంకా 17 ఎకరాల్లో రూ.43.79 కోట్లతో వేదపాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. దీంతోపాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేయడానికి 101 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భక్తుల వసతి కోసం కొండపై డార్మెటరీ హాల్ ఏర్పాటు చేశారు. వైటీడీఏకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడంతోపాటు పరిపాలనలో పారదర్శకతకు పట్టం కట్టారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.76 కోట్లు మంజూరు చేసింది. దీనిలో అన్నదానం సెంటర్ నిర్మాణానికి రూ.35.25 కోట్లు కేటాయించింది. శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధి, గుడి చెరువు సుందరీకరణకు మరో రూ.20 కోట్లు మంజూరు చేసింది.శరవేగంగా అన్ని ఆలయాల అభివృద్ధిభద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భూ సేకరణకు ప్రభుత్వం రూ.60.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. వరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయ మాడవీధుల ఏర్పాటు, నిర్మాణానికి రూ.30 కోట్లు ప్రత్యేక అభివృద్ధి నిధులు, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) నిధుల నుండి కేటాయించింది. మాడవీధుల పనులు పురోగతిలో ఉన్నాయి. దీంతోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొడవటంచశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, దేవాలయ అభివృద్ధికి రూ.12.15 కోట్లు మంజూరు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ కురుమూరి జాతరకు సంబంధించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగానే రూ.110 కోట్లతో కొండపైకి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా స్థానాల లక్ష్మురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ వేదిక, అభిషేక మండపం, వసతి గృహాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.20 కోట్లు మంజూరు చేసింది. కామారెడ్డి జిల్లాలోని సలాబత్పూర్ శ్రీ మారుతీ మందిర్కు సంబంధించి రూ.6.70 కోట్లతో కల్యాణమండపం, ప్రకారమండపం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యతః కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి.గత ప్రభుత్వం కేవలం ఒక టెంపుల్ మాత్రమే డెవలప్ చేసిన పరిస్థితి ఉన్నది. అయితే, మా ప్రభుత్వం మాత్రం వేములవాడ, భద్రాద్రి, కొండగట్టు, ధర్మపురి మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని చాలా దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నం. బాసర, కీసర భద్రాద్రి, భద్రకాళి ఐనవోలు, కొమురవెల్లి ఇలా ఎన్నో టెంపుల్ లను డెవలప్ చేస్తున్నం. వాటి విస్తరణ పనులు నడుస్తున్నాయి. వీలైనంత వేగంగా పనులు చేపడుతున్నం. టెంపుల్ పనులు పూర్తి చేసేదాకా మేం నిద్రపోం. అయితే, భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేసేందుకే తాము ఈ చర్యలు చేపడుతున్నాం.

# హైదరాబాద్‌లో సీపీ సజ్జనార్ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

- రౌడీషీటర్లు నేర ప్రవృత్తి విడిచిపెట్టాలని హెచ్చరిక
- పెట్రోలింగ్ సిబ్బంది ఎంత మేర అప్రమత్తంగా ఉన్నారని నేరుగా ఆరా
- రాత్రివేళల్లో హొటళ్లు, దుకాణాలు, తెరిచి ఉంచితే కఠిన చర్యలు



హైదరాబాద్ నవంబర్ 24 (నగరనిజం న్యూస్ ): హైదరాబాద్‌లో సీపీ సజ్జనార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి 3 గంటల వరకు లంగర్‌హౌస్, టోలిచౌకి ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. రౌడీషీటర్ల ఇండ్లకు నేరుగా వెళ్లారు. రౌడీషీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవనంపై ఆరా తీశారు. నేర ప్రవృత్తి విడిచిపెట్టాలని హెచ్చరించారు. మళ్లీ నేరాల వైపు అడుగు వేస్తే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. నేర ప్రవృత్తి వీడి సన్మార్గంలోకి రావాలని వారికి హితవు పలికారు. టోలిచౌకి పరిధిలో రాత్రిపూట తెరిచి ఉన్న హొటళ్లు, దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల్లోకి వెళ్లారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో షాపులు తెరిచి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేశారు.పెట్రోలింగ్ సిబ్బంది ఎంత మేర అప్రమత్తంగా ఉన్నారు, రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు అనే అంశాలపై క్షేత్రస్థాయిలో నేరుగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు, అధికారులను స్వయంగా కలుసుకుని, గస్తీ పాయింట్లు, స్పందన వేగం, సమస్యల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి.. స్టేషన్ జనరల్ డైరీ, రాత్రి చేసిన ఎంట్రీలు, డ్యూటీలో ఉన్న సిబ్బంది హాజరు వివరాలు, వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో పోలిసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎలా స్పందిస్తున్నారన్న విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నట్లు తెలిపారు. పీపుల్ వెల్ఫేర్ పోలిసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు సిబ్బంది బాధ్యతా భావాన్ని పెంపొందించడమే కాకుండా, సేవల నాణ్యతను మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. విజిబుల్ పోలిసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించిన ఆయన, నగరంలో నేరాలపై కఠినమైన పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి సమస్యకు వెంటనే స్పందించే విధంగా బృందాలు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల రద్దు అప్రజాస్వామ్యం

- కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు టీడబ్ల్యూజేఎఫ్, హెచ్ యూజే ధర్నా
- చట్టాల పునరుద్ధరణ చేసేవరకు పోరుబాట: ఫెడరేషన్ నాయకులు రాంచందర్ బసవపున్నయ్య






హైదరాబాద్ నవంబర్ 24 (నగరనిజం న్యూస్ )కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేంతవరకు కార్మికులు, జర్నలిస్టులు పోరాటం చేయాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ విద్యానగర్ లోని కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ఐయూజే) ఆధ్వర్యంలో కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జర్నలిస్టుల ఐక్యత జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటలపాటు ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఫెడరేషన్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ పి. రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను గాలికొదిలేసి కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రం వ్యవరిస్తున్నదన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేయడం అన్యాయమని చెప్పారు. వెంటనే లేబర్ కోడ్ల నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ... ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దుచేయడాన్ని ఖండించారు. ఇప్పటికే అనేక సమస్యలతో జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారీ, కొత్త లేబర్ కోడ్లతో సమస్యలు జరిలమవుతాయని అన్నారు. జర్నలిస్టులు ఇప్పటికే కోడ్లు విఘాతంగా మారాయని వ్యాఖ్యానించారు. ధర్నా అనంతరం సెంట్రల్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిశ్వ భూషణ్ పృష్టికి ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.కార్మికులకు జీవన్మరణ సమస్య: జె వెంకటేష్జర్నలిస్టులనుద్దేశించి కార్మిక సంఘం నేత జె వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మిక చట్టాలు స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉన్నాయని గుర్తు చేశారు. కొత్త లేబర్ కోడ్లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను నిర్ణయించే అధికారం యాజమానులు, ప్రభుత్వాల చేతుల్లో లేబర్కోడ్ ద్వారా పెట్టారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు కూడా ఇవ్వకుండా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడున్న 8 పనిగంటల పనివిధానం పోయి 12 నుంచి 16 గంటల వరకు పెరుగుతుందని వివరించారు. ఓవర్టైమ్పై నిబంధనలు రూపొందించలేదని చెప్పారు. ఉద్యోగ భద్రతకు గ్యారంటీ లేదని చెప్పారు. ఈఎస్ఐ, పీఎఫ్ నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం చేతులేత్తేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రభాకర్, గుడిగ రఘు, బి. రాజశేఖర్, జి. మాణిక్ ప్రభు, కార్యదర్శులు ఈ చంద్రశేఖర్, గండ్ర నవీన్, దామోదర్, కార్యవర్గ సభ్యులు మణిమాల, హరిప్రసాద్, మేకల కృష్ణ, మధుకర్, రమేష్, సైదులు, హెచ్ యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి. జగదీశ్వర్, హెచ్ యూజే నాయకులు లలిత, రమాదేవి, రత్నాకర్, తలారీ శ్రీనివాసరావు, జీవన్ రెడ్డి, రమేష్, కాలేబు, సర్వేశ్వర్ రావు, బ్రహ్మం, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు ఆహ్వానం




**నవంబర్ 26 18వ మహా పడి పూజ మాజీ సర్పంచ్ రాజు నాయక్,**

షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 24 నగర నిజం శ్రీశ్రీశ్రీ కే.శే. సతీష్ నాయర్, మరియు శ్రీశ్రీశ్రీ గిరీషన్ నాయర్ ఆశీస్సులతో, నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్ట తాండ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ జటావత్ రాజు నాయక్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఏడాది 18వ మహా పడి పూజను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ మహా పడి పూజ నవంబర్ 26వ తేదీ మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ గురుస్వామి స్వగృహంలో జరగనుంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ పవిత్రమైన కార్యక్రమంలో స్వాములు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, స్వామి అనుగ్రహాన్ని పొందాలని మాజీసర్పంచ్ జటావత్ రాజు నాయక్ గురుస్వామి (18వ పడి)లి విజ్ఞప్తి చేశారు. పడి పూజ సందర్భంగా స్వాములకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. ఈ మహా పడి పూజ ఒక ఆధ్యాత్మిక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పూజలో పాల్గొని స్వామి సేవలో తరించాలని భక్తులను కోరారు.

# గ్లోబల్ హెూలీస్టిక్ హీలింగ్ సెంటర్‌ను ప్రారంభించిన

- డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం: నగర నిజం (ప్రతినిధి).ఖమ్మం నవంబర్ 24. 2025.ఖమ్మం నగరం, మమత రోడ్డు అల్లీపురం క్రాస్ రోడ్ దగ్గర లోని నాయరా పెట్రోల్ బంక్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ హెూలీస్టిక్ హీలింగ్ సెంటర్ ను రాష్ట్ర వ్యవసాయ చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆదివారం ప్రారంభించారు. హీలింగ్ క్లినిక్ నిర్వాహకురాలు గుగ్గిళ్ల లావణ్య ,రామారావు లను అభినందించారు. ఎలాంటి మెడిసిన్, సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆక్యుపంక్చర్ చికిత్సా విధానం ఖమ్మం వంటి నగరాలకు అందుబాటులోకి వస్తుండటం మంచి పరిణామంగా పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళి పేర్కొన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఉపాధి మార్గాలను ఎంచుకోవటం అభినందనీయమని స్థానిక కార్పొరేటర్ ఆళ్ల నిరీషారెడ్డి అన్నారు. ఆక్యు ప్రెజర్, ఆక్యుపంచర్ అనేవి ఓ ప్రాచీన వైద్య విధానం,అనేక రకాల రుగ్మతలకు చక్కటి ,దీర్ఘకాలిక ప్రయోజనం కలదు,ఎలాంటి మందులు లేకుండా కేవలం మెరిడియన్స్ చికిత్స చేయడం ద్వారా దీర్ఘకాలిక మరియు ఇన్స్టంట్ సమస్యలకు చక్కటి పరిష్కారం కలదు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానం మనం ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అని డాక్టర్లు కిజారుల్లా, మురళీధర్ తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం నెలకొల్పిన ఈ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నాయకులు బాణాల లక్ష్మణ్, భాస్కర్, బీఆర్ఎస్ నాయకురాలు షకీనా ,పెంటి వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల వెంకన్న, వెంకటక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.




# ఓట్ చోరీని అడ్డుకొని తీరడమే ప్రధాన లక్ష్యంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




కూకట్పల్లి నవంబర్ 24,(నగర నిజం ప్రతినిధి) :ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ అయిన ఓట్ చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు.ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్ లో కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్,అధ్యక్షతన బ్లాక్, డివిజన్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఓట్ చోర్ ను అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని రేపటి నుండే మొదలుపెట్టనున్నట్టు బండి రమేష్ తెలిపారు.

# షాద్ నగర్ ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన

- అండగా ఉంటామని హామీ ఇచ్చిన
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



మహబూబ్నగర్ జిల్లా నగర నిజం నవంబర్ 24(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) షాద్నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఇటీవల హత్యకు గురైన రాజశేఖర్ కుటుంబాన్ని సోమవారం నాడు పరామర్శించిన పలు విషయాలు కుటుంబాన్ని అడిగి తెలుసుకుందాం తమ్ముడు చంద్రశేఖర్ బిసి యాదవ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నందుకు గాను కక్షతో ఆ అమ్మాయి తండ్రి కక్షతో ఈ హత్యకు పాల్పడం జరిగింది.కులాంతర వివాహం చేసుకున్న చంద్రశేఖర్ దొరకకపోవడం వలన అతని అన్న అయినా ఎర్ర రాజశేఖర్ ను లక్ష్యంగా చేసుకొని దారుణంగా హింసించి అడవి ప్రాంతంలోనే చంపి తగలబెట్టడం జరిగింది.ఈ దారుణమైన హత్య కుల ఉన్మాదంతో, కుల వివక్షతతో జరిగింది.ఈ సంఘటన జరిగిన సమయంలో మంద కృష్ణ మాదిగ ఢిల్లీలో ఉండడంవల్ల బాధిత కుటుంబం వద్దకు రాలేకపోయారు. అందువలన నిన్న ఢిల్లీ నుండి వచ్చిన మందకృష్ణ మాదిగ ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. సంఘటన జరిగిన తీరు మొదల వివరాలను తెలుసుకోవడం జరిగింది.కుటుంబ సభ్యుల సమక్షంలో మరియు మీడియా సమక్షంలో మంద కృష్ణ మాదిగ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో షాద్ నగర్ ఏసీపి ( పోలీసు శాఖ) తో అలాగే ఆర్డీవో గారితో ఫోన్ లో మాట్లాడి కుటుంబానికి చట్టపరంగా రావలసిన అన్ని రకాల సదుపాయాలను అందించాలని ఎక్స్ గ్రేషియా వచ్చేలా చూడాలని భూమితో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగం వచ్చేలా చూడాలని ముఖ్యంగా నిందితులకు బెయిల్ రాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరలో అన్ని రకాల ఏర్పాటు చేసి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

# మల్కాజ్గిరి యూత్ కాంగ్రెస్ నేత ఆరిఫ్ పుట్టినరోజు వేడుకలో బండి రమేష్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 24 (నగర నిజం ప్రతినిధి):మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై ఆరిఫ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, యువత పార్టీకి వెన్నెముకగా నిలవాలని, ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మోయిజ్, సలీం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.పుట్టినరోజు వేడుకలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంది.**

# వలిగొండ మండలంలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం





- మహిళల సాధికారత వైపు కాంగ్రెస్ ప్రభుత్వ మరో అడుగు

వలిగొండ నవంబర్24( నగరనిజం )యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. మహిళలకు స్వయంగా చీరలను అందజేస్తూ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల సాధికారతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు.తెలంగాణలో దాదాపు కోటికి పైగా మహిళా సంఘాలసభ్యులకు ఉత్తమ నాణ్యత గల చేనేత చీరలను ఉచితంగా పంపిణీ చేయడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.మహిళల ఆత్మగౌరవం పెంపొందించేందుకు ఈ పథకం కీలకంగా ఉంటుందని, గ్రామీణ మహిళలకు చేనేతను చేరవేయడం ద్వంద్వ ప్రయోజనమని అన్నారు.కార్యక్రమంలో వలిగొండ మండల పట్టణ మహిళా సంఘ అధ్యక్షురాలు తిరుపతమ్మ, భువనగిరి స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేములకొండలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కార్యక్రమం



వలిగొండ నవంబర్24( నగరనిజం) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంభువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో వేములకొండ గ్రామానికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. ఈ మేరకు మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లపంపుల రాములు, మాజీ కోఆప్షన్ మెంబర్ %ాఖ% రసూల్, కాడిగాళ్లరవి, మాజీ ఉపసర్పంచ్ కొత్త వెంకటేశం, బీసు స్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను గుర్తించి ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడంలో సహకరించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డికి మరియు గ్రామ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు

• డి. సునిత, ఐపీఎస్







వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 24(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా సోమవారం నాడు నూతన ఎస్పీగా డి. సునిత, ఐపీఎస్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం ముందుగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి. కార్యాలయంలో పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని తెలిపారు. పారదర్శక పాలన, సమర్థమైన నేర నివారణ, సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు స్పష్టమైన న్యాయం, వేగవంతమైన సేవ, భద్రతాభావం కల్పించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ మాఫియా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవినీతి, అసాంఘిక ప్రవర్తనపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వనపర్తి ప్రజల గౌరవం, భద్రత, ప్రశాంతత మా మొదటి ప్రాధాన్యం. మహిళలు, పిల్లలు భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత. చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల నమ్మకం పెరిగితేనే సమర్థ, ప్రభావవంతమైన పోలీసింగ్ సాధ్యం" అని తెలిపారు.ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలు, ప్రమోషన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డ్రంక్ మరియు డ్రైవింగ్, ఓవర్‌స్పీడింగ్‌పై జీరో టోలరెన్స్ అమలు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.వనపర్తి జిల్లాను రాష్ట్రంలో భద్రతా పరంగా ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు నూతన ఎస్పీ ని అపోలో మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీరశెట్టిపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ...

• తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప




నగరనిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 24:::తాండూరు మండలం వీరశెట్టిపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ (పీడీజీ ) రమేష్ చంద్రపండిత్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని దాతలు లయన్ బసప్ప (డీసీ ), రమేష్ చంద్ర పండిట్, పర్యాద రామకృష్ణ, గార్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది..ఈ సంధర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ ఆర్.శరణుబసప్ప మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు విస్తృతంగా నిర్వహిస్తున్నము అని, ప్రతి నెల తాండూరు పట్టణంలోని రెయిన్బో ఆస్పత్రిలో రెండో గురువారం మరియు నాలుగవ గురువారం నిర్వహించే ఉచిత కంటి శస్త్ర చికిత్సలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో 92 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాండూరు అధ్యక్షులు ఆర్. శరణుబసప్ప, కోశాధికారి, బి. గౌరిశంకర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎడ్రామీ బసప్ప , వివేక్ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బీడే వీరభద్రప్ప, మాజీ సర్పంచ్ బీడే నాగప్ప,యువజాగృతి అధ్యక్షులు పర్యాద రామకృష్ణ, గ్రామ కార్యదర్శి నజీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన పెద్దఅంబర్‌పేట్ "ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్" హయత్‌నగర్‌లో ఘనంగా ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**








ఎల్‌బీ నగర్, నవంబర్ 24 (నగర నిజం): హయత్‌నగర్ కుంట్లూర్ రోడ్ లో పెద్దఅంబర్‌పేట్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ ఉజ్వలారెడ్డి, సిఐ ధన్వంత్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరచారి, పాల్గొన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, వారిని మంచి మార్గంలో నడిపించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దీనికి పోలీస్ శాఖ కూడా పూర్తి సహకారం అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం



అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 24, (నగర నిజం) మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతికి ప్రతీకగా, ఇందిరమ్మ చీరలను రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శాసన సభ్యుల చేతుల మీదుగా అందజేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని శివ గార్డెన్స్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహిళా సోదరీమణులకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నాయకులు మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్. బాస్కర చారి, ఎంఆర్ఓ సుదర్శన్ రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, మాజీ జెడ్పిటిసి శ్రీ దేవదాస్ గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ గౌస్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సెర్ఫ్ పిడి లీల కుమారి, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం..

**రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుంది...**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి..**





అబ్దుల్లాపూర్ మెట్, నవంబర్ 24, (నగర నిజం) అబ్దుల్లాపూర్మెట్ వైఎన్ఆర్ పంక్షన్ హాల్ లో బాటసింగారం రైతు సేవ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ( మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాటసింగారం రైతు సేవ సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రైతులు తమ రుణాలను సకాలంలో చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని సూచించారు..రైతు భరోసా ఇస్తూనే రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని అన్నారు. పెద్ద మొత్తంలో రుణాలు తీసుకున్నవారి నుంచి రుణాలు వసూలు చేయాలని.. పేద మధ్యతరగతి వాళ్ళని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు..రైతులకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి,సింగిల్ విండో డైరక్టర్లు,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు..పలు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



